

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
8 పేజీలు | శనివారం | నవంబర్ 18,2023 | www.navatelangana.com

బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

కాంగ్రెస్ గూటికి చేరిన మాజీ ఎంపీ మంద జగన్నాథం



నవ తెలంగాణ- అలంపూర్

తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మంద జగన్నాథం ఎంపీగా ఉండి తెలంగాణ రాష్ట్ర విభజన ప్రక్రియలో కీలకంగా పనిచేశారు. పార్లమెంటులో ఆంధ్ర ఎంపీల తో కొట్లాడి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం కోసం పార్లమెంట్ లో బిల్లు సమయంలో తెలంగాణ ఎంపీలకు నాయకత్వం వహిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రస్తుతం జరగనున్న 2023శాసనసభ ఎన్నికల్లో తన కుమారుడు మంద శ్రీనాథ్ కు అలంపూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని అధిష్టానం ను కోరిన ఫలితం దక్కలేదు. తన కుమారునికి బీఆర్ఎస్ బీఫారం ఇవ్వకపోయిన కనీసం సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న అబ్రహం కు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వాలని మందా జగన్నాథం పట్టుబట్టారు. టికెట్ ఇస్తామని ప్రకటించిన కేసీఆర్ చివరకు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన చల్లా వెంకట్రామిరెడ్డి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా అవకాశం తగ్గించుకున్నారు. అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఫారమును సైతం తన అనుచరుడు విజయుడు కు ఇవ్వాలని కోరడంతో బీఆర్ఎస్ అధిష్టానం విజయుడుకు బీఫారం ఇచ్చి సిట్టింగ్ ఎమ్మెల్యేకు మొండి చేసి చూపింది. ఎస్సీ రిజర్వుడ్ గా ఉన్న అలంపూర్ నియోజకవర్గంలో చల్లా వెంకట్రామిరెడ్డి ఆధిపత్యంను సహించలేక, బీఆర్ఎస్ ఢిల్లీలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మంద జగన్నాథం అసంతృప్తిగా ఉంటూ ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉన్నారు. తనకు ఆత్మగౌరవం లేని బీఆర్ఎస్ లో ఇమడలేక శుక్రవారం పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో మందా జగన్నాథం, తన కుమారుడు మందా శ్రీనాథ్ అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ తో కలిసి వెళ్లి మల్లికార్జున కార్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ కీలక నేతగా ఉన్న మంద జగనాథం కాంగ్రెస్ లో చేరడంతో రోజురోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ కు జోష్ రెట్టింపు స్థాయిలో పెరిగింది.

అయిజ : అయిజ బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి డాక్టర్. మందా జగన్నాథం శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.అలంపూర్ నియోజకవర్గంలోని ఆయన సొంత గ్రామం కొండేరు నుంచి కాన్వాయ్ లో హైదరాబాద్ కు బయలుదేరారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి మాణిక్య ఠాక్రే, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతుచిక్కని ఓటరు నాడి

- ఓట్లకోసం నోట్ల రాజకీయాలు
- సమస్యలను గాలికి వదలి డబ్బుల పంపిణీ
- బీఆర్ఎస్,కాంగ్రెస్ సభలకు కూలీల తరలింపు
- బీఆర్ఎస్,కాంగ్రెస్ సభలకు కూలీల తరలింపు

మాకు పార్టీలో సంబంధం లేదు...డబ్బులిస్తే.. సభలకు వస్తాం. ఓట్ల కోసం నోట్ల రాజకీయాలకు పాల్పడుతున్నారు. అధికారంలో ఉన్నవారు ప్రతి పక్షాలనే తేడా లేకుండా సభలకు కూలీలను తరలిస్తున్నారు.ఒకరోజుకు మహిళలకు రూ.3 వందలు, పురుషులకు 5వందలిచ్చి సభలకు తరలిస్తున్నారని పలువురు తెలిపారు. స్థానిక సమస్యలను వదలి డబ్బు పంపిణీ చేస్తే.. ప్రజలే ఓట్లు వేస్తారన్న బ్రమలో నాయకులున్నారు. పార్టీలు నిర్వహించే లక్షలాది మంది సభలకు వస్తున్నా..ఓటు ఎక్కడ వేస్తారో చెప్పడం లేదు. అధికార బీఆర్ఎస్,ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు డబ్బుల పంపిణీ పైనే ఆశలు పెట్టుకున్నారు. ఓట్ల కోసం చేస్తున్న రాజకీయాలు చూస్తేంటే మనకు విస్మయం కల్గిస్తోంది.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి





వివరాలు మధ్య పేజీలో...

నన్ను గెలిపిస్తే సైనికుడిలా పని చేస్తా



నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి నియోజకవర్గం లో జరిగిన టువంటి ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మెగా రెడ్డి మాజీ మంత్రి చిన్నారెడ్డి కర్ణాటక మంత్రి వర్యులు సుధాకర్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి పార్లమెంట్ ఇన్చార్జి పివి మోహన్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అంతా అవినీతిమయ మెనని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ నేటి వరకు ఆ హామీలను తుంగ లో తొక్కారని రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుం టున్నారని అందుకే కాంగ్రెస్ పార్టీ లోకి అత్యధి కంగా వలసలు నమోద యా యని వారన్నారు కాంగ్రెస్ పార్టీలోకి 200 మంది కార్యకర్తలు రఘు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరాలని వారన్నారు. మేఘారెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలలో కేసీఆర్‌పాలనలో అంతా అవినీతి మయమైన ని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్ ఈనాటికి ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపిస్తే మీకు సైనికుడిలా మీ పెద్ద కొడుకుల మీ మనవడిలా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుకి ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూమును పరిశీలన

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందులాల్ పవర్ అన్నారు శుక్రవారం నాడు చిట్యాల లోని ఏఎంసి వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోదాంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఈవీఎం స్ట్రాంగ్ రూమును ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు రిసెప్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కౌంటర్లు ఏర్పాటు చేసి పిఓ, ఏపీఓ ,లు ,ఎన్నికల సిబ్బంది వచ్చినప్పుడు రూట్ల వారీగా కౌంటర్ క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతిరావు ఆర్డీవో పద్మావతి నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

చెల్లింపు వార్తలను పక్కాగా గుర్తించాలి :కలెక్టర్



నవతెలంగాణ- కందనూలు

ఎంసిఎంసి సెల్ ద్వారా రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను పక్కాగా గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ ఆదేశి ంచారు. శుక్రవారం కలెక్టరేట్లోని జి1లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజువారి దినపత్రికల్లో వచ్చే చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్య ర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. అలాగే శాటిలైట్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని సూచించారు.వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, మరియు సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని కలెక్టర్ తెలిపారు.

సోషల్ మీడియా పోస్టులపై నిఘా..

సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చడానికి రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎం సి ఎం సి సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
శనివారం | నవంబర్ 18,2023 | www.navatelangana.com

లక్ష మెజార్టీతో లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం : ఎంపీపీ



మిడ్జిల్ : జడ్చర్లలో లక్ష మెజార్టీతో చర్లకోల లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం అని, ప్రతిపక్షాల పార్టీల నాయకులు చెప్పే మాటలకు ప్రజలు మోసపోవద్దని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎంపీపీ సుదర్శన్ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని వెలుగోమ్ముల గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం లక్ష్మన్న చేసిన పనులను వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎమ్మెల్యేగా ఎన్నికైన లక్ష్మారెడ్డి వెంటనే బీటీ వేయడంతో పాటు వాగుల్లో కోట్ల రూపాయలతో 2 చెక్ డ్యామ్ నిర్మించడంతో పుష్కలంగా రైతులకు సాగు నీరందుతుందని తెలిపారు. ముచ్చటగా మూడోసారి లక్ష్మన్నకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు రఘుపతిరెడ్డి, సత్యం గౌడ్, బాబ, మన్యం, సాయిలు, కృష్ణయ్య, బాలస్వామి, మోహన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బాల్ రెడ్డి, జగత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బాల్‌రెడ్డి, రాములు, కృష్ణయ్య స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే మా కుటుంబం

- పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి



మహమ్మదాబాద్ : పరిగి నియోజకవర్గ ప్రజలే మా కుటుంబమని పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నంచర్లలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు పంటల పెట్టుబడి సాయం అందించి ఆదుకున్నారని చెప్పారు. పేదింటి ఆడబిడ్డల వ్యూహానికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సాయం, ఆసరా పింఛన్లు పెంపు, మిషన్ భగీరథతో ఇంటింటికీ స్వచ్ఛమైన నీటి సరఫరా వంటివి ప్రజల జీవన విధానంలో ఎంతో మార్పు తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కొప్పుల మహేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా మరోసారి ఆశీర్వదించండి నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలుస్తామని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్షపతి, నంచర్ల మాజీ సర్పంచ్ గాయత్రి, ఎంపీటీసీ పద్మమ్మ, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, బీ.రాజు, తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జిల్లా చైర్మన్‌గా తిరుపతి

బాలానగర్ : ఓబీసీ మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్‌గా బాలానగర్ సర్పంచ్ తిరుపతి నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లి కార్జునఖర్గే, ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి, జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి శుక్రవారం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి కి,జిల్లా పార్టీ అధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్, జడ్చర్ల కాంగ్రెస్అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోసం, పార్టీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.

చదువుతోనే పేదరిక నిర్మూలన : ఏఎస్ఐ

మిడ్జిల్ : గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రమశిక్షణతో అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటే భవిష్యత్‌లో రాణిస్తారని, ప్రతి విద్యార్థి దేశానికే వెన్నుముక్కలాంటి వారిని, చదువుతోనే పేదరికాన్ని నిర్మూలించవచ్చని ఏఎస్ఐ రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్ష్యసాధనకు ,విద్యార్థులు పెంచుకోవలసిన మార్గం అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారన్నారు. ఇంటర్మీడియట్ విద్య ప్రతి విద్యార్థి భవిష్యత్ నిర్ణయిస్తుందని, ఇలాంటప్పుడే విద్యార్థి కష్టం అనుకోకుండా అధ్యాపకులు చెప్పే పాఠాలు ఇష్టంతో వినాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో మంచి మార్కులు సాధించి మండలం, జిల్లా, రాష్ట్రానికి కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సుదీర్ఘమైన తమ ఉపన్యాసం ద్వారా విద్యార్థులలో ప్రేరణ కలిగించారు . విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల గ్రామ పెద్దల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. చదువుకు ఉన్న విలువను తెలియజేస్తూ చదువు మాత్రమే పేదరికం నుంచి మనలను విజయం వైపు నడిపిస్తుందని ఉదాహరణలతో వివరించారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యతపై బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి మరిచి.. అరాచకాలకు ఆజ్యం : యెన్నం



మహబూబ్ నగర్ : . గత పది సంవత్సరాలుగా అభివృద్ధి మరిచి .. అరాచకాలకు బీఆర్ఎస్ ఆజ్యం పోస్తుందని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పత్తేపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించారు. భూములు ఆక్రమిస్తూ ,బెదిరింపులకు గురి చేస్తు న్నారని అన్నారు. ప్రతి వర్గానికి సంక్షేమం పథకాలు అందుబాటులో తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, సంక్షేమ పథకాలను ప్రతి గడప గడపకు అందిస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ప్రభుత్వం రేపు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గృహలక్ష్మి పథకం కింద అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రూ.5లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెం టీల తో ప్రజా సంక్షేమం అందరికీ అందుబాటులోకి వస్తుందని చెప్పారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి , ఓబీసీ సెల్ అధ్యక్షుడురాజు, ధర్మపూర్ నర్సింహారెడ్డి ,చంద్రశేఖర్, శేఖర్‌నాయక్ , మోహన్ యాదవ్ , శ్రీనివాస్, బాలరాజు , కర్నాకర్ , పాండు,కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ విఫలం
– కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి

మిడ్జిల్ : ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సాయిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని వేముల గ్రామంలో ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ అనే నినాదంతో ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుధ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే రైతులకు కౌలు రైతులకు మహిళలకు నిరుద్యోగులకు ఉపాధి హామీ కూలీలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.2500లు, వృద్ధులు, వితంతువులకు రూ.4000ల పింఛన్, రైతులకు కౌలు రైతులకు సంవత్సరానికి రూ.15000లు, రూ.500 కే సిలిండర్ రూ.2 లక్షల రుణమాఫీ,ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ , కిసాన్ సెల్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, రఘుపతి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఎండీ గౌస్, నర్సింహ,రాజా రెడ్డి, మంద జంగయ్య, భాస్కర్ నాయక్, జంగయ్య, జగదీశ్వర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్స్ భాస్కర్ రెడ్డి,శ్రీను నాయక్, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్లు ప్రశాంత్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శంకర్ నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి మాడ అశోక్, ప్రేమ్ రాజ్, నాయకులు చెన్నయ్య, శ్రీధర్, ఉస్మాన్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

- షష్ట్యాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షులు విజయానంద్ రెడ్డి



మహమ్మదాబాద్ : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని మహమ్మదాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల షష్ట్యాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షులు విజయానంద్ రెడ్డి అన్నారు. నేను నా పాఠశాల అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శుక్రవారం విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులు విజయానంద్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయుడు జైపాల్ రెడ్డి, ముంతాజ్, రామ్ రెడ్డి, బాలరాజ్, రాములు, నారాయణ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు టీడీపీ మద్దతు



హన్వాడ : మహబూబ్‌నగర్ శాసనసభ ఎన్నికల్లో హన్వాడ మండల తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపింది. శుక్రవారం హన్వాడ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఎండీ ఖాసీం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్ణయం మేరకు..ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి గెలుపు నకు కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ పార్లమెంటు కార్యదర్శి బాలప్ప, చెన్నయ్య , గోపాల్ , షబ్బీర్ , బాబా, ఖాజాబాల్‌రాజ్ , సత్యనారాయణ , శివుడు, సలీం , తిరుమలయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3

సమగ్ర తెలుగు దినపత్రిక

గద్వాల,నారాయణపేట

శనివారం | నవంబర్ 18,2023 | www.navatelangana.com

బీఆర్ఎస్ పథకాలే గెలిపిస్తాయి

- ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామరెడ్డి



ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు గెలిపిస్తాయని ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామరెడ్డి అన్నారు. శుక్రవారం భారత రాష్ట్ర సమితి పార్టీ అలం పూర్ అసెంబ్లీ అభ్యర్థి విజయుడు ఇంటింటి ప్రచారంలో భాగంగా .. మండలంలోని కలుగొట్ల , మెన్నిపాడు , బొంకూరు , బైరాపురం, బసాపురం ,ఉండవల్లి , తక్కశిల గ్రామాల్లో పర్యటించి ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని , మూడోసారి ముచ్చటగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే ప్రభుత్వం ఏర్పాటయ్యే విధంగా ప్రజలు తీర్పు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టిందని, కొత్తగా ఇంకా మహిళల కోసం ప్రత్యేక గ్యాస్ సిలిండర్లు మహిళా బీమా తదితర పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. నియోజవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గజేంద్ర రెడ్డి , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా.. పేదలకు అండా..

- మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, కాంగ్రెస్ జెండా పేదలకు అండగా నిలుస్తుందని మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతా దయాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పులిమామిడి, బిజ్వర్ తదితర గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లకాలం మీ మధ్యలో ఉంటూ ప్రజాసేవ చేయడానికి ముందు ఉంటానన్నారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను గడపగడపకు చేరేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. మక్తల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు ఓటర్లను కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతించారు. పులిమామిడిలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి , లక్ష్మి కాంత్ రెడ్డి, విగ్నేశ్వర్ రెడ్డి , కొక్కు శంకర్ లింగం , మోహన్ రెడ్డిలతో పాటు ఆయా గ్రామాల స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



ఊట్కూర్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అను గుణంగా చైర్మన్ న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట జిల్లా వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పెద్ద జెట్రం, అవుసలోని పల్లి గ్రామాలలో నిషేధిత డ్రగ్స్ , చట్టం 2005 పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసి స్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.సురేష్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ డీ.దత్తాత్రేయ పాల్గొని మాట్లాడుతూ పొగాకు, గుట్కా, ఖైనీ, తంబాకు లాంటి వాటిని వాడకూడదని, వీటి బారిన పడిన వారికి పునరావాస కేంద్రాలు అమలు ఉన్నాయన్నారు. ఎవరైనా రహస్యంగా అమ్మకాలు జరుపుతూ ఉంటే వారి సమాచారాన్ని రహస్యం గా పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతు ఎంపీటీసీ భీమమ్మ పంచాయతీ కార్యదర్శి శివానంద, క్రిష్ణ రెడ్డి, పార లీగల్ వాలంటీర్స్ హజమ్మ, ఊట్కూరు నారాయణ, నర్సింలు, పద్మ, హజమ్మ రజని, సుకన్య, అన్నమ్మ,శారద, రూపిక , హెల్త్ వర్కర్స్ జ్యోతి ,ఏఎన్ఎం గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు : ఎస్ఐ

ఉండవల్లి : కల్తీ పురుగుమందులు విక్రయిస్తున్న పెస్టిసైడ్ డీలర్ పై చర్యలు తీసుకోవాలని రూబడ్డి కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి కేశవ సుధీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. గురువారం కంపెనీ ప్రతినిధి కేశవ సుధీర్ తన కంపెనీ మందులను పరిశీలించడానికి ఉండవల్లి మండలకేంద్రంలోని శ్రీ జయ హనుమంతు ట్రేడర్స్ లోని కేసరి 75 ఎం ఎం మందులు పరిశీలించి తన కంపెనీకి స్కాన్ చేసి ఫోటో ద్వారా కంపెనీ యజమానికి పంపారు. కంపెనీ యజమానించి కూడా కల్తీ పురుగు మందు అని తేలడంతో ఉండవెల్లి పోలీస్స్టేషన్లో శ్రీ జయ హనుమంత్ ట్రేడర్స్ యజమానులపై కేసు నమోదు చేసి తెలిపారు. రాత్రి వేళలో ఫిర్యాదు చేయడం వలన శుక్రవారం ఉదయం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. కంపెనీ ప్రతినిధి కేశవ సుధీర్ పుంగనూరు గ్రామం కరీంనగర్ జిల్లా అని తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





గట్టు : బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని బీఆర్ఎస్ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బింగిదొడ్డి తండా, వాయిల కుంట తండా, నల్లగట్టు తండా గ్రామాల్లో బీఆర్ఎస్ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాలలో పర్యటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. తండాలలో గిరిజనులు సాంప్రదాయం నృత్యాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తండాలను పట్టించుకున్న పాపాన పోలేదని, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకున్నారన్నారు. గతంలో సేవాలాల్ మహారాజ్ జయంతిని కూడా జరపలేక పోయారన్నారు. తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి తండాలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వం తరఫున అధికారికంగా జరుపుతూ ప్రతి గ్రామాలలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ దేవాలయాలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు . గిరిజన విద్యార్థులకు రాష్ట్రంలోనే అన్ని నియోజకవర్గాలలో ఎస్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తండాలను మరింత అభివృద్ధి చేసుకోవడం కోసం సీఎంగా కేసీఆర్‌ని, ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, జెడ్పీటీసీ బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, మండల అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి , సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు , సర్పంచ్ కృష్ణవేణి నరేందర్ నాయక్, ఎంపీటీసీ ఆనంద్ గౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ ఇమామ్ , వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సురేష్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు గద్వాల తిమ్మప్ప, బజారి, అంగడి బసవరాజ్, ఆలీ, రాము, జీ. వేణుగోపాల్ , ఆలూరు రామయ్య శెట్టి, నర్సన్ గౌడు, గొల్ల రాముడు, అమరేష్, రామకృష్ణ నాయుడు, హనుమంతు రెడ్డి మోహన్ గౌడ్, వెంకటేష్ నాయక్, మున్యానాయక్, బాలునాయక్, బాలునాయక్, శంకర్, గోపాల్, బసప్ప, సోమ్లా నాయక్, గోపాల్‌నాయక్, ఇమ్మానాయక్ , గట్టు మండల యూత్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలంలోని వామనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. చిన్న తిమ్మన్న, పెద్దబాయి, రామన్న, రవి, గోపాల్, నర్సింలు, పిట్టల ముని, బోయ మన్యం, పిట్టల రంగన్న, రాఘవేంద్ర, హెూటల్ గోవిందు, నాయుడు, గోవిందు, సల్వరాజ్, పెద్దబ్బాయి జయన్న, నరసింహులు, జై రాములు,చిన్న వెంకటన్న, జనార్ధన్, నిలబయి నాగరాజు, పెద్దబ్బాయి జగన్నాథం, గవిగుట్ట రాముడు, శంకర్ వీరితోపాటు మరో 70మంది ఎమ్మెల్యే గారి అధ్వర్యంలో గులాబీ గూటికి చేరారు. వీరందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, కౌన్సిలర్ దౌలు, బీఆర్ఎస్ నాయకులు గోవిందు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి బాటలు వేసుకుందాం

- కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత



ధరూర్: అభివృద్ధికి బాటలు వేసుకుందామని కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని 25,27,36 వార్డ్ లలో వెంకట కృష్ణారెడ్డి బంగ్లాతో కలిసి కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ గడపగడప ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నడిగడ్డ బహుజన బిడ్డల ఆత్మగౌరవం, విద్య, వైద్యం అభివృద్ధి సంక్షేమం కోసం ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపైన బహుజన జండా ఎగురవేసి గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసు కుందా మన్నారు. బంగ్లా కుటుంబ పాల నను ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి గద్దె దించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు బండ్ల లక్ష్మీదేవి, గంజిపేట్ శంకర్, మధుసూదన్ బాబు,వెంకట కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి బంగ్లా నల్లారెడ్డి, ఇషాక్, యూసుఫ్, లత్తిపురం వెంకట్రా మిరెడ్డి,నరిసింహులు, పరుశ, కృష్ణ, ప్రవీణ్, మలిం మదీన్, తుమ్మల నరసింహ, నాగేంద్ర యాదవ్,భాస్కర్ యాదవ్, గంజిపేట్ తిమ్మన్న, తిమోతి,జమ్మిచేడు ఆనంద్,రాము,మాల శ్రీను, కరాటే సత్యం,నాగ శంకర్, మహిమూద్, కిషోర్ (సీతాలు) మోహన్ యదవ్, నందు, దినేష్, బంగి నవీన్, వెంకటస్వామి ఆచారి, జహంగీర్, కుంట రవి నాయుడు, జమల్,రాము, సమీర్, అప్సర్,కొత్త గణేష్,సి.వై అనిల్, షాష, రాఘవేంద్ర, మనోజ్, గంజి రాము, జనార్ధన్ గౌడ్, కిఫాయిత్, భీసన్న, రామకృష్ణ,బుడకల ప్రకాష్, సాంబ గౌడ్, ఆనంద్ గౌడ్, పరమేష్, కృష్ణారెడ్డి, నరిసింహులు, కేకే శేఖర్, గోపాల్, అఫీజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ధరూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ పార్టీ గద్వాల మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బండ్ల లక్ష్మీ దేవి చంద్రశేఖర్ రెడ్డి తనయుడి బండ్ల వెంకటేశ్వర రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూర్ ఉప్ప సర్పంచ్ సవారన్న , వార్డు మెంబర్ చాకలి మల్లి సంగల్య తయుడు శ్రీను, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థికి ప్రతిభ

ఉట్కూర్ : జిల్లా సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలో మండలంలోని చిన్న పొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అర్చన ప్రథమ స్థానం సాధించి జిల్లా విద్యాశాఖ సిబ్బంది పద్మానళిని, శ్రీనివాస్ చేతుల మీదుగా రూ .3000 నగదు బహుమతి అందుకుంది. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం పట్ల విద్యార్థిని ప్రతిభకు కృషి చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు నరసింహ, గ్రామ ప్రజలకు రవీందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ , ఉపాధ్యాయ బృందం,గ్రామ ప్రజాప్రతినిధులు,పెద్దలు అభినందించారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

- రిజర్వ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు

క్రిష్ణా : ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడమే లక్ష్యం అని రిజర్వ్ ఇన్స్పెక్టర్ శేఖర్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని సమస్యా త్మక గ్రామాలైన గుడెబల్లూర్, ముడుమల్ గ్రామాలలో జిల్లా పోలీసులు, కేంద్రం సాయుధ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకుఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అలాంటి వారిని ప్రతి గ్రామంలో ముందస్తుగా గుర్తించి బైండోవర్ చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ భాస్కర్, ఏఎస్ఐ సురేందర్ బాబు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలక ఆయుధం : కలెక్టర్



నవతెలంగాణ- కందనూలు

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలక ఆయుధమని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలో ఓటర్లను అవగాహన కల్పించేందుకు జిల్లా స్వీప్ నోడల్ అధికారి కృష్ణా ఆధ్వర్యంలో రోజుకో మండలంలో యువ ఓటర్లకు అవగాహన కల్పించారు.ఇందులో భాగంగా శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెలికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరుపై అవగాహన కల్పించారు. జన్మనిచ్చిన తల్లి కంటే దేశం చాలా గొప్పదని భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచిం చారు. ప్రలోభాలకు గురి అయి రాజ్యాంగం కల్పించిన ఓటును అమ్ముకోవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా తన ఓటును వినియోగించుకునేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నదని తెలిపారుఎన్నికల సందర్భంగా ఎక్కడైనా తమ గ్రామాల్లో ఓటర్లకు గురి చేస్తే అంశాలను సి విజిల్,1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాకు ఇప్పుడే తొలిసారి ఓటు హక్కు వచ్చిందన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ పోలింగ్ రోజున తప్పకుండా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు మొదటిసారి రావడం చాలా సంతోషంగా ఉందని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటును నచ్చిన వ్యక్తికే ధైర్యంగా ఓటు వేస్తామని విద్యార్థులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, యం.సి.సి నోడల్ అధికారిని ఉష, మరో నోడల్ అధికారిని రమాదేవి, నెలికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ షేక్ ఖాజాబీ, లెక్చరర్లు శైలజ, కోదండరాములు, రామకృష్ణ, ప్రసాదు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశమిస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తా : కూచుకుల్లా రాజేష్ రెడ్డి

నవతెలంగాణ- బిజినేపల్లి

ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చూపిస్తానని నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ శుక్రవారం లట్టి పల్లి గ్రామం పంచాయితీ పరిధిలోని ఎర్రకుంట తండా,రావుల చెరువు తాండ,భధ్య తాండ, ఉడగల్ కుంట తాండ, నక్క చెరువు తండాలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని జోరుగా చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ఈ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజలకు ఏమి చేసింది లేదన్నారు. అలాగే చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ లేక వారి ఆత్మహత్యలకు కారణంగా మారిందే తప్ప పేదలకు డబుల్ బెడ్ రూమ్ మూడు ఎకరాల భూమి ఆసరా పింఛన్లు ఇలా చెప్పుకునిపోతే అనేక పథకాలు ఇవ్వడంలో విఫల మైందన్నారు. ఈ పథకాలు ఆనాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన తెలిపారు. అలాగే ఈ నాగర్ కర్నూల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తే పేద ప్రజలకు అండగా ఉంటానని ఆయన తెలిపారు .కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాన్య నాయక్ ప్రేమ్ లాల్‌నాయక్ ,జడ్పీటీసి హరిచరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుహాసిన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తాం: జూపల్లి

నవతెలంగాణ-వీపనగండ్ల

గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పిస్తామని, పంటలు ఎండుతున్న పాలకులు రైతులను పట్టించుకోవడం లేదు అని కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి మండలంలోని, చిన్నమారు, వెల్లూరు గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ చిన్నంబాయి నీ మండలం గా ఏర్పాటుచేసి గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్డు డ్రైనేజీలు తాగునీటి సౌకర్యం కల్పిస్తూ అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు సమయం వచ్చిందని కొల్లాపూర్ లో కాంగ్రెస్



పార్టీ అభ్యర్థిగా తనకు చేయి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో కి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత , కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఉమ్మడి మండల మాది జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, మండల సీనియర్ నాయకులు కొత్త కళ్యాణ్ రామ్ తదితరులు పాల్గొన్నారు

జూపల్లి గెలిపించాలని ఇంటింటి ప్రచారం

ఉమ్మడి మండలంలోని కొప్పునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే చేపట్టే ఆరు గ్యారంటీల పథకాన్ని ప్రజలకు వివరిస్తూ చేయి గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో పాటు కల్వరాల, గోవర్ధనగిరి, తుంకుంట, బొల్లారం, గోపాల్ దీన్నే రంగవరం, పుల్గర్ చర్ల, సంగినేనిపల్లి పలు గ్రామాలల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్ , మండల సీనియర్ నాయకులు, సుదర్శన్ రెడ్డి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ హయాంలోని సీసీ రోడ్లు డ్రైనేజీలు గ్రామాలకు బీటీ రోడ్లు, మంజూరు చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. బి ఆర్ ఎస్ పాలనలో ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేయడం జరుగుతుందని సామాన్య పేద ప్రజలకు అందడం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంబడే చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి జరగాలంటే కొల్లాపూర్ ఎమ్మెల్యే



అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చెయ్యి గుర్తుకు ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, వైయస్ వెంకటయ్య, నక్క విష్ణు, రవీందర్ రెడ్డి గోపి, మాజీ ఎంపిటిసి పెంటయ్య, కుమ్మరి వెంకటస్వామి, సుధాకర్ రెడ్డి, బి వెంకటస్వామి ,చుక్క కర్ణాకర్, కమ్మరి స్వామి, ఆకుల, సురేష్ తదితరులు పాల్గొన్నారు

అంతుచిక్కని

ఓటరు నాడి





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మాకు పార్టీలో సంబంధం లేదు...డబ్బులిస్తే.. సభలకు వస్తాం. ఓట్ల కోసం నోట్ల రాజకీయాలకు పాల్పడుతున్నారు. అధికారంలో ఉన్నవారు ప్రతి పక్షాలనే తేడా లేకుండా సభలకు కూలీలను తరలిస్తున్నారు.ఒకరోజుకు మహిళలకు రూ.3 వందలు, పురుషులకు 5వందలిచ్చి సభలకు తరలిస్తున్నారని పలువురు తెలిపారు. స్థానిక సమస్యలను వదలి డబ్బు పంపిణీ చేస్తే.. ప్రజలే ఓట్లు వేస్తారన్న భ్రమలో నాయకులున్నారు. పార్టీలు నిర్వహించే లక్షలాది మంది సభలకు వస్తున్నా..ఓటు ఎక్కడ వేస్తారో చెప్పడం లేదు. అధికార బీఆర్ఎస్,ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు డబ్బుల పంపిణీ పైనే ఆశలు పెట్టుకున్నారు. ఓట్ల కోసం చేస్తున్న రాజకీయాలు చూస్తేంటే మనకు విస్మయం కల్గిస్తోంది.ముత్యాలక్క ఈ రోజు ఏ పనికి పోతున్నావు. నన్ను కూడా తీసుకెల్లవే. తిండిగింజలకు కరువయ్యింది అంటూ.. రాములక్క ముత్యాలక్కను అడిగింది. నేనయితే 15 రోజులుగా రాజకీయ పార్టీల ఓట్ల పండగలకు పోతున్నానే... ఉదయం 10 గంటలకు పోయ్యి సాయంకాలం 6 గంటలకు ఇంటికి రావాలి. రోజుకు రూ. 3వందలిస్తున్నారు.మధ్యహ్నాం భోజనం ,రాత్రిపూట మంచి చెడ్డ చూస్తారని చెప్పింది. దీంతో ముత్యాలక్క విస్తుపోయింది.15 రోజులుగా జెండా పండగలకు పోతున్నావా? అక్కడ ఏమి చేయాలి నన్ను కూడా తీసుకెల్లరాదా అని ప్రాదేయ పడింది. అక్కడ పనిఏమి లేదు.చేతికి జెండా ఇస్తరు. నెత్తికి టోపి పెడతారు. వాళ్ల ఓటేయాలని చెబుతారు మనం కూడా వారితో గొంతు కలపాలి.వేలాది మందితో సభలు జరిగితే... మనం మధ్య మధ్యలో జెండాలు ఉపాలి. డ్యాన్స్ వచ్చిన ఆడాలి.ఇది మనం చేసే పని అంటూ చెప్పింది. కాదు రామక్క ఒకే పార్టీకి రోజు సభలు ఉండవు కదా.. అని మల్లీ అడిగింది. కాదే ముత్యాలక్క ఎలక్షన్లు ఈనెల 30న ఉంటాయి. అప్పటి వరకు మనకు కూలీ దొరుకుతోంది. ఈ రోజు ఒక పార్టీ పిలిస్తే... రేపు మరో పార్టీ ర్యాలీకి పిలుస్తారు. మనకు ఈ 10 రోజులు రోజు పని ఉంటుంది. అని చెప్పింది. కూలీలుగా మనం పోయి ప్రచారం చేస్తే... గెలిచిన పార్టీ మనకు సహాయం ఎలా చేస్తుందని మల్లీ అడిగింది. ముత్యాలక్క నీకు ఏమీ తెలియదు. ఈ ఐదేండ్ల కాలంలో ఏనాయకుడైనా మనకు పది రూపాయలు ఇచ్చిండా... మన సమస్యలను పట్టించుకున్నాడా.. అటువంటిది ఏమీ లేదు. అందుకే డబ్బులు తీసుకొని ప్రచారం చేస్తాం. ఆతర్వాత గెలిచిన పార్టీ మాకు ఎటువంటి సహాయం చేయదు. ఎన్నికలలోనే నాలుగు రోజులు పనిదొరికిందన్న సంతోషం ఉంది అని చెప్పింది. ఇంతలో ఒక నిజాయితీ కల్గిన నాయకుడు వచ్చి ఏమో మాట్లాడుతన్నారని రామక్క, ముత్యాలక్కను అడిగిండు. ఏమి లేదు సారూ.. ఎలక్షన్లలో నాయకులు గెలిచిన తర్వాత ఏలాగు మాకు పనిచేయరు. అందుకే వారి ప్రచారినికి కూలీలుగా పోతున్నామని ఇద్దరు చెప్పారు. దీంతో ఆయన కల్గచేసుకొని మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నాం. డబ్బులకు ఓట్లను అమ్ముకుంటే నిజాయితీ కల్గిన నాయకులు ఓడిపోయి అప్రస్వామికం రాజ్యమేలుతుందని అంటారు. ఓటు అనేది ఒకఆయుధం వంటిది.దాన్ని ఉపయో గించుకొని నీతి నిజాయితీ కల్గిన నాయకులను ఎన్నుకోవాలని సలహా ఇచ్చిండు.నాయకుడు చెప్పిన మాటలు నమ్మిన ముత్యాలక్క, రామక్క ఇకనుంచి డబ్బులకు దాసోహం అనేదే లేదని నిజాయితీ కల్గిన నాయకులనే ఎన్నుకుంటామని ఆయనకు బరోసా ఇచ్చారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

గడచిన ఐదు సంవత్సరాలలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు వినవద్దు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి, శ్రీరంగాపురం మండలంలోని తాటి పాముల, కంబాల పూర్, వెంకటాపూర్, నాగసానిపల్లి, నగరాల, శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో మంత్రి ప్రచారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోనే వనపర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని ప్రజలు అభివృద్ధికే పట్టం కడతా రన్నారు. మూడోసారి తెలంగాణలో కేసీఆర్ ఏముఖ్యమంత్రి అవుతారని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజలంతా జరిగిన అభివృద్ధిని చూస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు ప్రజలను కల్లబొల్లి మాటలు చెబుతూ మాయ చేస్తున్నారని దీన్ని ప్రజలు గమనించాలన్నారు. మరోసారి ప్రజలు ఆశీర్వదిస్తే భవిష్యత్తులో వనపర్తిని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతానన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా ఆయా గ్రామాల్లో వివిధ పార్టీల నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పెబ్బేరు శ్రీ రంగాపురం మండల ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

-ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి మెగా రెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వనపర్తి కాంగ్రెస్ అభ్యర్థి టీ మెగా రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు మండలంలోని రంగాపురం, ఈర్ల దీన్నే, బూడిదపాడు, కొత్త సుగుర్, సుగుర్, భూనాది పురం, గుమ్మడం, గుమ్మడం తాండ, యాపర్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు తెలంగాణలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకత ప్రారంభమైందని ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి ఈసారి ప్రజలు అధికారాన్ని ఇవ్వబోతున్నా రన్నారు. గడిచిన పది సంవత్సరాలలో అవినీతి అక్రమాలతో టీఆర్ఎస్ పాలన సాగించిందని ప్రజలు టిఆర్ఎస్ పాలన పట్ల విసుగు చెందారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లపై ప్రజల్లో విశేష స్పందన కనిపిస్తుంది అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీరంను గెలిపించాలని ప్రచారం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలో పాటు కల్వరాల, గోవర్ధనగిరి, తుంకుంట, బొల్లారం, గోపాల్ దీన్నే రంగవరం, పుల్గర్ చర్ల, సంగినేనిపల్లి పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ కల్వరాల గ్రామ అధ్యక్షులు మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజక వర్గం లో సిసి రోడ్లు డ్రైనేజీలు గ్రామాలకు బీటీ రోడ్లు, అభివృద్ధి చేయడం జరిగిం దన్నారు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ప్రజలకు నేరుగా అందుతున్నా యన్నారు అభివృద్ధి జరగాలంటే మరో మారు కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు ఏటూరి కురుమయ్య, రవీందర్ రెడ్డి, బాబు రెడ్డి, వేణు మాధవరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాగన్న, బిచ్చన్న, శేఖర్ లక్ష్మయ్య,పాల్గొన్నారు

పెద్ద కొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామంలో ఎంపీటీసీ ప్రతాపరెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ పిల్లి యాదగిరి, గంట్రావుపల్లి గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిర్ల కృష్ణయ్య, గుంటి శేఖర్, ఎల్లోల అరవింద ఆచారి, కల్వకోల్ గ్రామంలో ప్రచారం చేశారు. ఎంపీటీసీ వెంకటస్వామి, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బంట్రోత్ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ శ్రీనివాసులు, సాతాపూర్ గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, జొన్నల బగుడా గ్రామంలో హర్షన్న యువసేన తాలూకా నాయకులు రవి నాయక్, చిన్న కొత్తపల్లి గ్రామంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్, అడ్వకేట్ జలంధర్, అదేవిధంగా కొత్తయాపట్ల, సంజీవపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ అభ్యర్థి అయిన బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటికి ఓటర్లకు టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ను గురించి మరియు ఇప్పుడు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఓటర్లకు తెలియపరిచారు. 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి అయిన బీరం హర్షవర్ధన్ రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బాబురావు, కొత్తపేట సింగిల్ విండో డైరెక్టర్ రాము యాదవ్, సంజీవరావు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గౌరారం వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత కరెంట్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కెసిఆర్ కి దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కారు గుర్తుకు ఓట్లు వేసి ఆయన గెలుపుకు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇప్పుడు



వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు మల్లయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, ఎత్తం బాలస్వామి, నారాయణ, ఏటూరి కురుమయ్య, కరుణాకర్ రెడ్డి నారాయణరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించాలి

• ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి





నవతెలంగాణ - తిమ్మాజీపేట

కాంగ్రెస్ కు ఓటేస్తే తెలంగాణ రాష్ట్రం సర్వనాశనం అవుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో ఆర్ సి తండా ఆవంచ అమ్మపల్లి బుద్ధ సముద్రం నేరాలపల్లి మారేపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయనకు గ్రామాలలో పెద్ద ఎత్తున గజ మాలలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో నెంబర్ వన్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని చీకటిమయం చేయాలని చూస్తుంది కాంగ్రెస్ అని అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన బీఆర్ఎస్ కావాలో చీకటిమయం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని చీకటిమయం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. సీఎం కేసీఆర్ తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నార. అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించాలని గ్రామాలలో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న రోజుల్లో ముచ్చటగా మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడదామన్నారు. చేసిన అభివృద్ధిని, రాబోయే ఐదేళ్ల కాలంలో చేపట్టబోయే అభివృద్ధిని వివరించే మేనిఫెస్టోను ప్రజలకు వివరించి ముచ్చటగా మూడవసారి బిఆర్ఎస్ పార్టీ భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించి, కెసిఆర్ గారిని ముఖ్యమంత్రి గా చేసేందుకు నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జడ్పిటిసి దయాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రైతుబంధు అధ్యక్షులు వెంకటస్వామి యాదవ్ విండో వైస్ చైర్మన్ రాందేవ్ రెడ్డి కార్యదర్శి జైపాల్ రెడ్డి మర్రి వెంకట్ రెడ్డి సీనియర్ నాయకులు జెట్టి వెంకటేష్ నర్వ రఘు నాగేందర్ గౌడ్ మోహనచారి సర్పంచులు గమ్మి అజయ్ లక్ష్మి నరసింహారెడ్డి రేణమ్మ నాగమణి స్థానిక నాయకులు రమేష్ రాజు సురేందర్ రెడ్డి వెంకటయ్య ఉషన్న జంగిరెడ్డి శ్రీరామ్ రమేష్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇంటింటా సౌభాగ్యం..

• కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇంటింటా సౌభాగ్యం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఇప్పటివరకు ఎమ్మెల్యేగా కొనసాగి నియోజకవర్గ సమస్యలు పట్టించుకోని అధికార పార్టీ అభ్యర్థి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మాడుగుల మండలంలోని శెట్టిపల్లి, గౌరారం గ్రామాలలో శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. నియోజకవర్గానికి ఎమ్మె ల్యేగా కొనసాగిన జైపాల్ యాదవ్ మరో సారి ఎన్నికలలో పోటీ చేస్తూ ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు అడిగేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆయనకు ఎన్నికలలో తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏనాడైనా నియోజకవర్గ అభివృద్ధి గురించి ఆలోచించిందా అంటూ ప్రశ్నించారు. నియోజవర్గంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం కాంగ్రెస్ పార్టీ గెలిపేనని అన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, సాగునీరు



ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం పై సీఎం కేసీఆర్ సవతి తల్లి ప్రేమ చూపించారని అందుకే ఈ ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే తపన ఉన్నప్పటికీ కొంతమంది స్వార్థ పరుల వల్ల నేను అనుకున్నంత స్థాయిలో పనిచేయలేకపోయారని, ఎమ్మెల్యే గా అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని అన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కల్వకుర్తిలో భారీ మెజార్టీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గార్మి వేడుకలలో పాల్గొన్న కసిరెడ్డి నారాయణరెడ్డి..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు , ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు రషీద్ ఇంట్లో నిర్వహించిన గార్మి వేడుకలలో కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రషీద్ ఆయన సోదరులు నారాయణరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముస్లిం టోపీ అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ సర్పంచ్ భూపతిరెడ్డి , సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, చీమర్ల అర్జున్ రెడ్డి , నాయకులు మధుసూదన్ రెడ్డి, పురుషోత్తం, శంకర్ నాయక్ ,రాజు , రామస్వామి, రమేష్ యాదవ్ , రాజు, కృష్ణ , సరెందర్, రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్: మల్లు రవి



నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ, బడుగు బలహీన అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామానికి చేరుకున్నవారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో నిరుపేద ప్రజల అభ్యున్నతి కోసం వారికి మేలు చేసే విధంగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలను ఏర్పాటు చేశామని కానీ నేటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో బలహీన వర్గాల సంగతి మరచి బిఆర్ఎస్ కార్యకర్తల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు న్నారని విమర్శిం చారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు మనో హర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మోడీ జెడ్పిటిసి నారాయణ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, డైరెక్టర్ వి రాజ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహర్ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘు, కొండా నాగేష్ మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే బీదలకు న్యాయం : ఎంపీపీ

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

దేశంలోనూ, రాష్ట్రంలోనూ, పేదలకు న్యాయం జరిగిందంటే ఒక కాంగ్రెస్ హయాంలోనే జరిగిందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మారేడు మాన్ దిన్నే గ్రామానికి చెందిన ఎస్టీ సెల్లా అధ్యక్షుడు మేఘవత్ శంకర్ నాయక్ , నాయకులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పార్టీలో చేర్చుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీదవారికి న్యాయం జరిగిందంటే ఒక్క కాంగ్రెస్ సహయం లోనే జరిగిందని పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, భూ పంపిణీ, బ్యాంకుల జాతీయ కరణ, వంటి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే తగ్గుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు అయిన హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన జూపల్లి కృష్ణారావు గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రయ్య , పెద్దకొత్తపల్లిసింగిల్ విండో చైర్మన్ శీను వాసు యాదవ్, సర్పంచ్ దేవేందర్ , ఉప సర్పంచ్ మల్లయ్య , వేడుక రావు పల్లి తాండా విద్య కమిటీ చైర్మన్ శ్రీను నాయక్ , సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- అచ్చంపేట

మద్దిమడుగు గ్రామానికి చెందిన వెంకటయ్య తో పాటు 10 మంది మాదిగ కుటుంబాల వ్యక్తులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ పదివేల రూపాయలు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మోపత్యయ్య లు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మాదిగ లకు, అగ్రకులాల కు మధ్య వివాదంగా ఉన్న సర్వే నంబర్ 3, 15 నాలో ఉన్న భూమి వివాదంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అగ్రవర్ణాల కు (కబ్జాదారుల కు) అండగా నిలుస్తూ.. మాదిగలకు అన్యాయం అన్యాయం చేశాడని వారు ఆరోపించారు. అనంతరం నిమ్స్ హాస్పి టల్ అధికారులతో మాట్లాడి మెరుగైన వైద్యం అంది ంచాలని కోరినట్లు తెలిపారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీసాల విజయ్, భారత్ కుమార్, రాజుగోపాల్, చింత రవి,విక్రమ్, నిరంజన్, పాల్గొన్నారు.

కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ -వంగూరు

వంగూరు మండలంలోని గాజర పోతారెడ్డిపల్లి గ్రామాలలో ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి శ్రీపతిరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాలలో గడప గడప తిరుగుతూ ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. పోతారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు టిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను చూసి జనాలు నీరాజనాలు పలుకుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లాలు యాదవ్ టిఆర్ఎస్ శ్రేణులు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ కమిటీలో తిమ్మాజిపేటకు ప్రాధాన్యత

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యూత్ కాంగ్రెస్ లో చురుకుగా పనిచేసిన వారికి పదవులు ఇవ్వడం జరుగుతుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ తెలిపారు. యూత్ కాంగ్రెస్ లో విభాగంలో చురుకుగా పనిచేస్తున్న మారేపల్లికి చెందిన రాజగాని సహదేవ్ యూత్ కాంగ్రెస్ నాగర్ కర్నూల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందుకున్నారు. అదేవిధంగా బుద్ధ సముద్రం కాలనీకి చెందిన గట్ల శ్రీకాంత్ రెడ్డి కి యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామక పత్రాలను డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొనిదల రాములు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. తమపై నమ్మకం ఉంచి యూత్ కాంగ్రెస్ పదవులు కట్టబెట్టిన మండల జిల్లా నాయకులకు నియామక పత్రాలు పొందిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం



నవతెలంగాణ- పెద్ద కొత్తపల్లి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకొని అందరికీ న్యాయం జరగాలని పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొల్లాపూర్ అసెంబ్లీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తీర్నాంపల్లి గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ రైతులకు రైతుబంధు, రైతు బీమా, ఒంటరి మహిళలకు పెన్షన్, వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్, బీసీలకు బీసీ బంద్, గొల్ల కురవలకు గొర్రెల పంపిణీ, శాకారులకు చేపల పంపిణీ, వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీని ఇచ్చి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలను వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని బిఆర్ఎస్ అభ్యర్థి బీర హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలోని పార్టీలకు చెందిన ప్రజాప్రతి నిధులు కార్యకర్తలు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో బంట్రోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గులాబీ కండువా కప పార్టీలో చేర్చుకున్నారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిన వారిలో యాలాల మంతయ్య యాలాల నాగమ్మ ,యాలాల రాముడు, యాలాల నిరంజన్ ,కొల్లే బీరయ్య, కొల్లే ఈదన్న, కొల్లే ఆదిరెడ్డి, జంబులయ్య , బీరయ్య, కొల్లే చిన్న బీరయ్య ,యాలాల రామచంద్రి ,కొల్లే రాజు ,కొల్లే రాముడు ,కొల్లే పార్వతమ్మ ,యాలాల చిన్న నాగమ్మ , ఉన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు పుట్టా ఈశ్వరయ్య పవన్ యాదవ్ పుట్టా శివకుమార్ ఎండి ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

33వ రాష్ట్రస్థాయి జూనియర్స్‌లో శిరీష ,పల్లవి ప్రతిభ



నవతెలంగాణ కందనూలు

ఈనెల 9వ తేదీన నారాయణపేట జిల్లాలోని స్టేడియం గ్రౌండ్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 14 సంవత్స రాల బాలబాలికల ఖో ఖో ఎంపికలు నిర్వహించారు ఈ ఎంపికలకు పెద్ద మద్దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జంగా శిరీష. . పల్లవి ఎండి. షేజాద్. క్రీడాకారులు పాల్గొని మంచి ప్రతిభ చూసి ఉమ్మడి మహ బూబ్నగర్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు ఈనెల 15.16.17 తారీకు వరకు మెదక్ జిల్లా తుఫాన్ లోని అర్సల్ల్ హై స్కూల్ పాఠశాలలో 33వ రాష్ట్రస్థాయి జూనియర్స్ బాల బాలికల క్రీడా పోటీల లో పాల్గొని శిరీష పల్లవి మంచి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా జట్టును 3వ స్థానంలో నిలబెట్టారు. బాలుర జట్టులో పాల్గొని మంచి ప్రతిభ చూపి జిల్లా జటను 5వ స్థానంలో నిలబెట్టారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి ఏ విలియం. తెలంగాణ రాష్ట్ర వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధూమర్ల నిరంజన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్. సెక్రటరీ పాండు. కోఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్ గౌడ్. మాజీ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వెంకటయ్య. పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యా యులు యాదగిరి పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు. గ్రామస్తులు. క్రీడాకారులు. అభినంది ంచారని పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సామ రమేష్ తెలిపారు.

బీఎస్పీని ఆదరించి గెలిపించండి

నవతెలంగాణ- తెలకపల్లి

బీఎస్పీ పార్టీని ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. శు క్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెలికాప్టర్ యాత్ర సందర్భంగా తెలకపల్లి మండల కేంద్రంలో బీఎస్పీ నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆర్ కే శివ శంకర్ మాట్లాడుతూ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి బహుజన రాజ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ఎన్ని గుర్తుకు ఓటు వేసి బహుజన రాజ్యం కోసం ప్రతి ఒక్కరు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల సీనియర్ నాయకులు బింపాగ్ మల్లేష్, మొగులాల్,విష్ణు, టౌన్ అధ్యక్షులు గుగ్గిల రాజేష్, శ్రీకాంత్,బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛందంగా ఓటును వినియోగించుకోవాలి

మదనాపురం : నవంబర్ 30 వ తేదీన ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా ఎన్నికల పరిశీలకులు సంజయ్ కుమార్ మిశ్రా తెలిపారు. మదనాపురం మండలంలో శుక్రవారం ఎన్నికల నిర్వహకుల పనితీరును పరిశీలించారు. .కార్యక్రమంలో తహసిల్దార్ అబ్రహం లింకన్,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి సమీర్ అహమద్ చేరిక

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సమీర్ అహమద్ శుక్రవారం సర్పంచ్ భూపతిరెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా సమీర్ అహమద్ అన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేయబోయే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ , నాయకులు రషీద్, మధుసూదన్ రెడ్డి, పురుషోత్తం, శంకర్ నాయక్ ,రాజు , రామస్వామి, రమేష్ యాదవ్ , రాజు, కృష్ణ, సరెందర్, రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి లో కాంగ్రెస్ గెలుపు ఖాయం..

నవ తెలంగాణ- వెల్దండ

కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసి రెడ్డి నారాయణ గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షుడు కడారి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తె బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి నారాయణ రెడ్డి ని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"పిల్లల కోసం తొలిమెట్టు"

నవతెలంగాణ కందనూలు

విద్యార్థులు తమ చదువుతోపాటు సామాజిక స్పృహ కలిగి ఉత్తమ పౌరులుగా రాణించాలని కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓవైస్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాగర్ కర్నూల్ యూనిట్ ఆధ్వర్యంలో పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమం పై ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లకు శిక్షణ తరగతులు నిర్వహించారుఈ సందర్భంగా వాలంటీర్లు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అనేక విషయాలతో పాటు లైఫ్ స్కిల్స్ పై అవగాహనను కల్పిస్తారు. ఈ నెల 18 నుంచి వాలంటీర్లకు కేటాయించిన పాఠశాలలో తమ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కేరమ, కృష్ణారావు తెలిపారు.

సుంకిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవ తెలంగాణ - వెల్దండ

మండల పరిధిలోని కుప్ప గండ్ల గ్రామపంచాయతీ నెమలిగుండ, కొత్త తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పూల్ సింగ్ , పాండు,మాత్య నాయక్ లు మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ , నాయక్ ఉపసర్పంచ్ దేశ్యా నాయక్, శివ రాజ్, లాలూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ తెగుళ్లను నివారణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కూర్నూల్ మండలంలోని వనపట్ల, పెద్దాపురం,గన్యగుల గ్రామంలో వేరుశనగ పంట,మినుములు మరియు మిరప పంటలను మండల వ్యవసాయ అధికారి పి. నర్మదా పరిశీలించారు.అదేవిధంగా వేరుశనగ పంటలో 45 రోజుల పంటకు ఏకరానికి 200 కేజీల జిప్సం వేసుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టవలసిందిగా రైతులకు సూచించారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పరిధిలో శు క్రవారం రైతు మధునాగుల ఆంజనేయులు వ్యవసాయ పొలంలో వేరుసెనగ సాగును పరిశీలించిన మండల విస్తీర్ణ వ్యవసాయ అధికారి సునీత ఏఈఓ మంజులతో కలిసి వేరుశనగ పంటను పరిశీలించారు. నివారణకు కార్బన్ డిజం ం మంకోజెబ్ 2.5 గ్రా./లీ. నీటికి కలిపి మొక్క మొదలు తడిచేలా పిచ్చికారి చేసుకోవాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం | నవంబర్ 18, 2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రం పరిశీలన



వీపనగండ్ల : మండలంలోని గోపాల్దిన్నె గ్రామంలోని పాఠశాలల పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీవో కథలప్ప పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికల భాగంగా పోలింగ్ కేంద్రంలో, తాగునీరు విద్యుత్ సౌకర్యం మూత్ర శాలలు, మరుగుదొడ్లు, మౌలిక వసతులు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించారు. నర్సరీలో బ్యాగ్ ఫీలింగ్ ఎర్ర మట్టి పట్టి నింపి ఎరువును నింపి సిలింద్ర నాశన గారిని బ్యాగ్ ఫిల్లింగ్ చేయాలని నిర్వాహకులకు సూచించారు. గ్రామానికి చెందిన మిట్టకడుపుల ఎల్లయ్య జ్యోతిల కూతురు నవ్య, కుమారుడు చందు బడికి వెళ్లకుండా గొర్రెల కాపరిగా పశువుల కాపరిగా వెళ్లడంతో ఎంపీడీవో గమనించి వారికి బడికి వెళ్లాలని నచ్చజెప్పారు. పిల్లలను బడిలో చేర్పించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విక్రం, ఉపాధ్యాయుడు బాల గౌడ్ తదితరులు ఉన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోండి

• జిల్లా అధికారి రామ మహేశ్వర్ రెడ్డి



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లాలో ఓటర్లను అవగాహన కల్పించేందుకు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందు లల్ పవర్ ఆదేశాల మేరకు జిల్లా స్వీట్ నోడల్ అధికారి రామ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రోజుకో మండలంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం పెబ్బే రు మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వీరభద్ర డిగ్రీ కళాశాలలో ఓటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లి కంటే దేశం చాలా గొప్పదని భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు ప్రలోభాలకు గురి అయ్యి రాజ్యాంగం కల్పించిన ఓటును అమ్ముకోవద్దని ఆయన హితపు పలికారు ప్రతి ఒక్కరూ నిర్భయంగా తన ఓటును వినియోగించుకునేందుకు మన జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకున్నదని ఆయన తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు తొలిసారి ఇప్పుడే ఓటు హక్కు వచ్చిందని నవంబర్ 30న జరిగే అసెంబ్లీ పోలింగ్ రోజున తప్పకుండా మేము ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు రావడం మాకు చాలా సంతోషంగా ఉందని మేము ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా మా ఓటును మాకు నచ్చిన వ్యక్తికి ధైర్యంగా ఓటు వేస్తామని విద్యార్థులు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి టి సీతారాం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ప్రతి పౌరుని హక్కుతో పాటు బాధ్యతలపై ఇవ్వ ఓటర్లకు ఆయన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రదీప్ ,వీరభద్ర కళాశాల ప్రిన్సిపాల్ వినోద్ కుమార్, మిషన్ శక్తిని విభాగానికి చెందిన కౌన్సిలర్ శ్రీవాణి ,సుమ ,ఎఫ్ ఆర్ ఓ పవన్ కుమార్ రెడ్డి ప్రభుత్వ ప్రైవేట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరిక

రాజాపూర్ : మండలంలోని దంజ తండా గ్రామ పంచాయతీకి చెందిన, సేవ్యానాయక్ తండాకు సంబంధించిన 4వ వార్డు మెంబెర్ రామ్ చందర్, 8వవార్డు మెంబెర్ చందర్, పత్య తదితరులు బీజేపీ నుంచి యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్ , జెడ్పీటీసీ మోహన్ నాయక్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కప్పేరి బచ్చిరెడ్డి, బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ రాచమల్ల యాదగిరి, వెంకట్ రాజ్, ఉప సర్పంచ్ రామ్ లాల్, విజయ్ రాథోడ్, జై లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ మండలంలోని చెన్నవేల్లి గ్రామపంచాయతీలో జక్క చంద్రమ్మ (58) అనారోగ్యంతో మరణించారు. బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధా వెంకట రామిరెడ్డి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాములు, మాజీ ఎంపీటీసీ రాజయ్య, బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు మల్లేష్, శ్రీను, బీఆర్ఎస్ సోషల్ మీడియా రాజాపూర్ మండల్ కన్వీనర్ ఉపా ధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజయ్య, భరత్, పరుశురాం, పెద్ద కురువ శ్రీశైలం, మనన్, బొంకూరు నరసింహులు, పెద్దపురం ఆంజనేయులు, మైబు, పెద్ద కురువ మల్లయ్య, బొం కూరు జంగయ్య, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

ఆత్మకురు : ఆత్మకూరు పట్టణంలోని ప్రధాన మసీదుల దగ్గర బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టెం రామ్మోహన్ రెడ్డిని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,కౌన్సిలర్ రామకృష్ణ ,ఎంపీపీ బంగారు శ్రీనివాసులు నాయకులు రవికుమార్ యాదవ్,గాడి కృష్ణమూర్తి ,శ్రీధర్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్ ,రియాజ్ అలీ,మైనార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

కారును ఢీకొన్న లారీ..

- ఒకరు మృతి మరొకరికి , గాయాలు



పెబ్బేరు : కారును వెనక నుంచి లారీ ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా మరొకరు గాయపడిన సంఘటన పెబ్బేరు మండల సమీపంలో 44వజాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ఎస్సై జగదీశ్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం.. గద్వాల పట్టణానికి చెందిన వెంకటస్వామి, రేణుకాదేవి, అల్లుడు రాజు తో కలిసి హైదరాబాదులో చదువుతున్న కుమారుడిని చూసేందుకు వెళుతుండగా పెబ్బేరు మండల కేంద్ర సమీపంలోని 44వ జాతీయ రహదారి బాలాజీ దాబా సమీపంలో వారి ఆల్టోకారును వెనుక నుండి తమిళనాడుకు చెందిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు రోడ్డుపై పల్టీలు పడడంతో రేణుకాదేవి 52 అక్కడికక్కడే చనిపోగా వెంకటస్వామి చేయి విరిగిపోయిందన్నారు. తమిళనాడు ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాస్ అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగినట్లు ఎస్సై తెలిపారు. రాజు ఫిర్యాదు మేరకు డ్రైవర్ శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి గాయపడ్డ వ్యక్తికి చికిత్స నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహ రిసెప్షన్ వేడుకల్లో.. లక్ష్మారెడ్డి

రాజాపూర్ : మండలంలోని రాఘవపూర్ గ్రామ పంచాయతీలోని హన్మండ్లతాండ లో డేగవాట్ శ్రీకాంత్-భూమిక వివాహ రిసెప్షన్ వేడుకలో జడ్చర్ల ఎమ్మెల్యే డా॥సి.లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీటీసీ మొహన్ నాయక్ , యువనేత అభిమన్యు రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, మంచాల కృష్ణయ్య , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి.. బీఆర్ఎస్ కౌన్సిలర్లు



వనపర్తి రూరల్ : వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్ విభూది నారాయణ ఎస్.కె కైరన్ షఫీ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిచ్చారెడ్డి మాట్లాడుతూ వనపర్తి మున్సిపల్ 8 వ వార్డు బీఆర్ ఎస్ కౌన్సిలర్ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అయినటువంటి విభూది నారాయణ 26వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె కైరున్ షఫీ కోఆప్షన్ సభ్యురాలు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ పాపిరెడ్డి వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరిని పార్టీ కండువాలతో ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య యాదవ్, రైల్వే బోర్డు మాజీ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రచారం..

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికీ కాంగ్రెస్ పార్టీ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీలను తెలియపరుస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,గంగాధర్, రామలక్ష్మారెడ్డి ,మాజీ ఎంపీటీసీ శారదమ్మ ,మంజుల ,గణేష్, రఘు ,షబ్బీర్ , తులసిరాజు, గాలి పంపు శ్రీను, ఈర్ల దీన్నే శ్రీనివాసులు, హాజ్మత్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చంద్ర ఘడ్‌ను అభివృద్ధి చేస్తా ..

- కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరి

అమరచింత మండలంలోని చంద్రఘడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామానికి బస్సు సౌకర్యం, చంద్రఘడ్ కోట ను పర్యాటక ప్రాంతంగా చేస్తానని, గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ తరపున తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కలుగీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయుభ్ ఖాన్, అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఆలతోనే అబివృద్ధి : సర్పంచులు

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కేవలం ఆల వెంకటేశ్వర్ రెడ్డితోనే జరుగుతుందని సర్పంచులు వాకిట బ్రహ్మమ్మ సత్యం, కురుమూర్తి,శివశంకర్ అన్నారు. శుక్రవారం మదనాపురం మండలంలోని అజ్జకోలు, రామన్ పాడ్,దుప్పల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత నియోజకవర్గంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి సంక్షేమ అభివృద్ధి చేశారన్నారు. పార్టీలకతీతంగా పథకాలను అందించి నిత్యం ప్రజల మద్య నడిచిన గొప్ప నేత ఆల అని కొనియాడారు. అలాంటి ఆత్మీయ నేతకు ప్రజలందరూ ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ మేనిఫెస్టో పథకాలను వివరించారు.

ఓటర్ స్లిప్పులను అందజేయాలి

• తహశీల్దార్ అబ్రహాం లింకన్



మదనాపురం : ఇండ్లను సందర్శించి ఓటర్లకు ఓటరు స్లిప్పులను అందజేయాలని తహశీల్దార్ అబ్రహాం లింకన్ అన్నారు.మదనాపురం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల బీఎల్ఓలకు,సెక్టార్ అధికారులకు శుక్రవారంపలు అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలలో బూత్ లెవల్ అధికారులు అన్ని ఏర్పాట్లను పరిశీలించి వసతులు కల్పించాలన్నారు. ఓటర్లకు అందించే స్లిప్పుల పంపిణీలో అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, స్పెషల్ ఆఫీసర్లుమండల విద్యాశాఖాదికారి కృష్ణయ్య, ఏఈ నరేష్, మండల పంచాయతీల అధికారిణి పుష్ప ,బీఎల్ఓలు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

• మంత్రి వీ. శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్ : మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట వేసిందని మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జామా మసీద్ వద్ద నమాజ్ అనంతరం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మైనారిటీ సోదరులకు చేసిన అభివృద్ధిని వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మరోసారి అవకాశం ఇవ్వండి... ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపండి. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. ఆపదొస్తే ఆదుకుంటా.. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ వల్లే సాధ్యమని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రూ.120 కోట్లతో మైనారిటీ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. 6 మైనార్టీ గురుకుల పాఠశాలలు, 6 మైనారిటీ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశామని భవిష్యత్‌లో వాటిని డిగ్రీ కళాశాలలుగా అప్గ్రేట్ చేస్తామన్నారు. మహబూబ్ నగర్ అంటేనే భిన్నత్వంలో ఏకత్వానికి, మతసామరస్యాలకు నిలయంగా మార్చామని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి హజ్ హౌస్ మహబూబ్ నగర్ లో నిర్మించామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, జామా మసీద్ కమిటీ చైర్మన్ అహ్మద్ అలీ సనా, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం పట్టణ అధ్యక్షుడు మోసిన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్

• బీ ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి

బాలానగర్ : 70 ఏళ్లు చేయని అభివృద్ధి పనులు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తొమ్మిది సంవత్సరాలలో దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని జడ్చర్ల బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డిఅన్నారు. శుక్రవారం బాలానగర్ మండలంలోని మోతీగనాపూర్. రూప్సింగ్ తండా. గుండేడ్ .జీడిగుట్ట తండా. జాలుగడ్డ తండా వాయుకుంట తండా .వచ్చే తండా లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సీటుకే కొట్లాడేవారు ప్రజలను ఏమి ఉద్ధరిస్తారని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన మంత్రులు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి వారి వారి రాష్ట్రాలలో అమలు చేసుకుంటున్నారని అన్నారు. గ్రామాలలో గిరిజన తండాలలో అభివృద్ధి చూసి ఓటు వేయాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఇప్పటికే గ్రామాల నుంచి తండాల వరకు బీటి రోడ్లు ఏర్పాటు చేశాం, తండాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకాలను ఏర్పాటు చేశామన్నారు. సీసీ రోడ్డు , అండర్ డ్రైనేజీ పనులను పూర్తి చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. కారు గుర్తుకే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆయన వెంబడి ఎంపీటీసీ మనోజ్ఞ రెడ్డి , దొండ్లపల్లి ఎంపీటీసీ అభిమన్యు రెడ్డి, సర్పంచ్ మాలతి యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, డీసీసీ చైర్మన్ వాల్లే నాయక్‌తో పాటు సర్పంచులు , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు , మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





మాకు కోళ్ల షెడ్లు.. మీకు కార్పొరేట్ పాఠశాలలా..?

• రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



కందనూలు : మా పిల్లలు కోళ్ల షెడ్లలో చదువుకోవాలి, మీ పిల్లలే మో కార్పొరేట్ పాఠశాలలలో చదువుకోవాలా ఇది ఎక్కడి అన్యాయం ఇంకా ఎన్నాళ్లు భరిస్తాం మేము నహి చలేగా మా ఓట్లు మేమే వేసుకుంటాం తమ పిల్లలను మేమే కార్పొరేట్ పాఠశాలలో చదివిచ్చుకుంటాం అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల బహిరంగ సభను నిర్వహించారు. ఈ సమావేశం బీఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పృథ్వి రాజ్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ నాగర్ కర్నూల్ గడ్డ పై బహుజన యుద్ధనౌక టైగర్ కొత్తపల్లి కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన అన్ని సమస్యలే ఉన్నాయని, కొన్ని గ్రామాలలో ఇల్లు లేక పేదలు బాత్రూంలోనే నివసిస్తున్నారని, బంగారు తెలంగాణ చేస్తామని తమ బతుకులు ఆగం చేశారని, నేటికీ ఇల్లు లేని నిరుపేదలు ఎందరో ఉన్నారని అన్నారు.ఏ పార్టీ కూడా ఎమ్మెల్యే టికెట్స్ లో అత్యధికంగా వారికి నచ్చిన వారికి ఇచ్చారని కానీ బీఎస్పీలో మాత్రం సబ్బండ వర్గాలకు సమానంగా టికెట్లను అందించి వారి గెలుపునకు బహుజన సమాజం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేదలందరికీ బీఎస్పీ అండగా ఉంటున్నదని, రేపు జరగబోయే ఎలక్షన్‌లో కొత్తపల్లి కుమార్‌కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపియాలని ఆశించారు. నాగర్ కర్నూల్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేదలందరూ ఏనుగు గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. తాము అధికారంలోకి వస్తే విద్య,వైద్య,ఉపాధి పరిశ్రమలలో కల్పించి ప్రతి పేదవాడిని ఉన్నతంగా తీర్చిదిద్దే బాధ్యత బీఎస్పీ పార్టీ తీసుకుంటుందని అన్నారు. ఇన్ని సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో నీవు పేదలకు ఎన్ని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించారో చెప్పగలవా అని నాగం జనార్దన్ రెడ్డి ప్రశ్నించారు. ఈ నియోజకవర్గంలో బహుజన నాయకుడు బిసి సామాజిక వర్గానికి చెందిన వంగ మోహన్ గౌడ్ అధికారులకు ఉండి హౌసింగ్ బోర్డును అనేక అభివృద్ధి పనులు చేశారు. నీవేం చేసినవో చెప్పాలని పశ్నించారు. 18 కోట్ల మందు తీసుకువచ్చి మా పిల్లలను తాపి వారి తాగుబోతులుగా చేసి వారిని అనారోగ్య బారిన పడేటట్లు చేయాలన్న మీ కుట్రను ఇకనుంచి సాగనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు తాలూకా ఇన్చార్జులు మండల అధ్యక్షులు బిఎస్పి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పతి గెలుపు కోసం.. సతి ఇంటింటి ప్రచారం

నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి , బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముచ్చటగా మూడవసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎస్ఆర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ఎన్నో అభివృద్ధి పనులు చేయించారన్నారు. ఈ సారి కారు గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలన్నారు. నారాయణపేట నుంచి యానగుంది వరకు రోడ్డును విస్తరింప చేశారని అన్నారు. మరికల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం బీదలకు ఎన్నో పథకాలను ప్రజల చెంతకు చేర్పించిందన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘన నివాళీ..

• కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.పర్ణికారెడ్డి



నారాయణపేట టౌన్ : నారాయణపేట నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఫర్నిక రెడ్డి నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో శుక్రవారం ఆమె తాతయ్య మాజీ దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి, నాన్న చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి ఘాట్ల దగ్గర ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు పథకాలను వెంటనే ప్రవేశపె డుతుందని అన్నారు. గ్యాస్ సిలిండర్ రూ.500 రూపాయలకే ఇస్తామని, రైతు రుణమాఫీ రెండు లక్షలు ఏకకాలంలో మాఫీ చేస్తామని, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా నిర్వహిస్తామని, అర్హులైన వారికి నాలుగు వేల పింఛన్ మంజూరు చేస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామని అన్నారు.రోడ్ షోలో ప్రజలు తండోపతండాలుగా హాజరయ్యారు. గత ప్రభుత్వాలు చేయని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లె దవఖానాలను పరిశీలించిన ఢిల్లీ ప్రత్యేక అధికారి

గట్టు : మండలానికి నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ డెవలప్ కార్యక్రమం భాగంగా వైద్యం, ఆరోగ్య శాఖకు ఆలూరు పల్లె దుకాణం, మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఢిల్లీ ప్రత్యేక అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఢిల్లీ నుంచి ప్రత్యేక అధికారి అన్నపూర్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్యంగా ఆరోగ్య శాఖకు సంబంధించిన అంశాలను గట్టు మండలం ఆరోగ్యశాఖ నందు ఏ అంశాలలో అయితే వెనుకబడి ఉందో అటువంటి అంశాలలో అభివృద్ధిని సాధించాలని అధికారులకు సూచించారు. మొదటగా మండలంలోని ఆలూరు పల్లె దుకాణం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ , డీఎంహెచ్ఓ , గట్టు మండల స్థాయి అధికారులు ఎంపీడీవో ,వైద్య అధికారులు తదితర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

